విజయ భారతి పిక్చర్స్

శభాష్ రంగా

దర్శకత్వం:
ఎం.ఎ.తిరుముగం
నిర్మాత:
సి.హెచ్.రామలింగరాజు
పూర్ణా రిలీజ్

Vijaya Bharati



శభాష్ రంగా

పరిచయం :

దొంగతనాలు, దోపిడీలు ఎక్కువయ్యాయని, ఇనస్పెక్టరు సుందరం, ఆ దొంగతనాల ముఠాకోసం వెయ్యికళ్ళతో కనిపెట్టి చూస్తున్నాడు. అది తెలిసిన ఆ ముఠా అతని కూతురు రాధనే బంధించి పారేసింది. ఒక్కగానొక్క కుమార్తె రాధ అతనికి. అందుకే మండి పడ్డాడు. గాలించడం మొదలు పెట్టాడు.

కమ్మరి రత్తయ్య కన్నకొడుకు రంగా. ఊరు చివర మేడలో చిన్నది. బాబోయ్ రక్షించండంటూ అరుస్తుంటే విని తలుపులు బ్రద్దలు చేసుకుని లోపలికి చొరబడ్డాడు. రాధని తెచ్చిన దొంగతో కలియబడతాడు. తన్ని తరిమేశాడు వాళ్ళని. కాని రాధ కనిపించలేదు. ఇంతలో యినస్పెక్టర్ తన సిబ్బందితో అక్కడికి రావడం, బీరువాలో బంధించబడివున్న తన బిడ్డ రాధని చూడ్డంతో మరింత మండిపడి రంగని అనుమానించి అరెస్టు చేశాడు. రాధ నిజం చెప్పి తనే జామీనుగా నిలచి, వదిలించింది రంగడ్ని. రంగ కృతజ్ఞత చూపించి దొంగల్ని పట్టిస్తానని శపథం చేశాడు. రంగంలోకి దూకాడు. రాధ రంగా ప్రేమించుకున్నారు. అల్లాగే రంగ చెల్లెలు స్వరాజ్యం రవిని ప్రేమించింది. రవి ఎవరో గాదు. ఇనస్పెక్టర్ సుందరం తమ్ముడే. ఇల్లా ఆత్మీయులయ్యారంతా.

ఈ సంగతులన్నీ భూగృహంలోవున్న ఆ కసాయి ముఠాకి చేరాయి. పార్కులో ప్రేమగీతాల్లో, మైమరచి ఆడి, పాడి, అలసి పడివున్న రాధని రంగాని దొంగలముఠా చూచింది. జీపుక్రింద పడేసి చంపాలని మీద మీదకి వేగంగా డ్రైవ్ చేసిందా ముఠా. రంగా ప్రమాదాన్ని గమనించాడు. రాధను ప్రక్కకు నెట్టి, తను వాళ్ళపైకి దూకాడు. వాళ్ళను బంధించి స్టేషన్‌లో ఇనస్పెక్టరికి అప్పచెప్పాడు. శభాష్‌రంగా అని మెచ్చుకున్నాడు ఇనస్పెక్టర్ సుందరం.

ముఠానాయకుడు రంగాని కనికరించి వదలడం చాలా ప్రమాదమను కున్నాడు. అతణ్ణి చంపి తనదారికి అడ్డం తొలగించుకోవాలను కుంటాడు. ఈ లోగా జైల్లో బంధించబడ్డ దొంగలు తప్పించుకున్నారు. ఊరంతా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

రంగా యింటికి వచ్చి చూసే సరికి తన తండ్రి కొలిమిదగ్గర ఆ తప్పించుకుని పారిపోయిన దొంగల చేతి బేడీలు తెగగొట్టబడి కనిపించాయ్.

ఈ ముఠాకి - తన తండ్రికి ఏం సంబంధం ? ఈ విషయం పోలీసులకి చెప్పాలా ? ఎలా చెప్పగలడు ? ఇంతకీ అసలు దొంగ ఎవరు ?

డబ్బుకోసం జరిగే దోపిడీలు, హత్యలు

ఎల్లా ఒకదాని వెంబడి ఒకటి వచ్చిపడ్డాయో

తెరసాక్షిగా ప్రతిబింభిస్తుందింక మీ ముందు !

చూస్తారుగా !!!

పాటలు

1 పాట   రచన : ఆరుద్ర   పాడినది : ఘంటసాల.

రంగా : ఓహో కార్మికా! ఓహోహో సాధకా!
సుఖముల అభ్యుదయం సృష్టించు సాధకా!
ఏటినీళ్ళ కట్టివేసే ఆనకట్టలు కట్టరా!
సాటి వాళ్ళ మానం కాచే సంగనేతల నేయరా!
శిలలు కొట్టి కలలు చేసి కళా ఖండం చెక్కరా
నిత్యస్వర్గం భూతలంలో నింపి మెరుగులు దిద్దరా జై జై సాధకా!

ప్రజల మేలుకు యంత్రరాశి భారతావని చేర్చరా
పాటుపడుతూ లోటునెంచి ప్రజలవెతల తీర్చరా
ప్రజల కొరకే ప్రాణమైనను పగలు రేయి యీయరా!
పచ్చనెత్తురు చెమటనోడ్చి పరిశ్రమిస్తూ సాగరా!
జై జై సాధకా!

ఉర్విలో గల కూలివాళ్ళను పిలిచి ఒకటిగ కూర్చవోయ్!
ఒక్కటే నరజాతియనుచు గొంతు ఎత్తి పాడవోయ్!
సమరమొస్తే కత్తి పట్టి యుద్ధభూమికి దూకవోయ్!
ధర్మనిరతి ప్రజలశక్తి విశదపరచి ఏలుకో!

2 పాట   రచన : ఆరుద్ర   పాడినది : సుశీల

రాధ : నే ప్రియమార తలచితిని – సుఖం నాలోన వెలిగినది
పుణ్య సుమమేదో విరిసినది అది
బుజ బుజ రేకులు విచ్చినది ||నే||

వెచ్చని మైకం పెరిగినది – మన
మెచ్చుటనోకద ఊగినది

ఆతని వలచి సోలితిని – అమరులలోకం పిలిచినది ॥నే॥

ప్రేమాస్పదుడే కన బడగా – తొలి
ప్రేయసినై ఎద ఒసగితిని
ప్రేమాంజలిగా ఎదురేగి – వాని
వక్షముపై నే ఒరిగితిని ॥నే॥

ఆజల జాసన లేఖవమే – అల – వానికి నన్నే జతపరిచె
ఆతని సతిగా భావించి మది – ఆశలు గొలుపగ తపమైతి ॥నే॥

దేవదళపతి షణ్ముఖుడే
నన్ను మనువాడు పూరిమి సఖుడే
కామిత మొసగే సుందరుడే నను
కట్టుకొనె కరం పట్టుకొనె ॥నే॥

కోరిన ప్రియుడె మురిపించె – తన
గుండెల నన్నే చేర్చుకొనె
మరల ఎంతో మురులుకొనె – నన్నె
మల్లిక పూవోలె ఏలుకొనె ॥నే॥

ప్రియుడా ప్రియుడా
ప్రియుడా ప్రియుడా
ప్రియుడా ప్రియుడా

3 పాట రచన : ఆరుద్ర పాడినది : ఘంటసాల, సుశీల

రాధ : సుధామురళి మనోహర ప్రేమవాహిని గ్రోలెను నా పెదవి.

రంగ : ఒకే మైకం అమ్మమ్మ పొంగును పొంగును తీయని పెనుతనివి.

రాధ : పాటలు పాడేపుష్పోడి విసిరే మల్లిక పిలిచింది

రంగ : చాటున పొంచే వన్నెలు అన్నీ చల్లగ ఇచ్చింది.

రాధ : వసంత కాలసుమాలపైన వాలెను తుమ్మెదలే

రంగ : తుమ్మెదవాల కమ్మని విందులు చేసెను అందాలే

రాధ : కన్నులతోనే నెచ్చెలి పలుక కలుగును కోరికలు

రంగ : కన్నె మనస్సే కానుకలొసగ గళమున మాలికలు

రాధ : మోహము రేగి హాస్యములాగ పూచును పరువాలు

రంగా : పూచినగోములు లీనముకాగా ముసిముసి సరసాలు

4 పాట రచన : ఆరుద్ర పాడినది : ఘంటసాల, సుశీల

రంగా : చాల మంచి కాలం హృదయం – సరసమాడు కాలం

రాధ : చాల మంచి కాలం కలసి – తేలిపోవు కాలం ||చాల||

రంగా : చిగురు బోడి మేని తెల్ల – చీర మార్చు కాలం

రాధ : మల్లెపూలు దాల్చి నీకై – మనసు పిలుచు కాలం

రంగా : పరుగులెత్తు మిసిమి చెలుని – మరులు గొలుపు కాలం

రాధ : వలచి చెలుని పిలచి చెలిమి – తాళమనెడు కాలం |చాల||

రంగా : అందరాని కలలో మునిగి – అనుభవించు కాలం

రాధ : అందమైన స్నేహం కొసరుచు – హాయి పెంచు కాలం

రంగా : మనసులోని రాగం–లోకం – మరచి పోవు కాలం ||చాల||

రాధ : నిన్నేకోరి మనసు వలచి – కరిగి పోవు కాలం

5 పాట రచన : ఆరుద్ర పాడినది : సుశీల

రాధ : జిలిబిలి జిలిబిలి చిన్నమ్మా
సింగారం కులకవె చిలకమ్మా
చిలిపిగ చిలిపిగ చిన్నమ్మా – ఎద
చిలికిన చెలిమిని చూడమ్మా

హాయిగ సొగసే పాడినది – కడు
తీయని తలపులు రేగినవి
ఆతని తలచిన కువకువలు – చెవు
లందున సన్నని గుసగుసలు ||జిలి||

అలవలె నిలువని చెలువాలు – నువ్వు
తలవని తలవని స్వప్నాలు
గోముగ నోములె పండవలె – నువ్వు
కోరిన పరవశ మొందవలె ||జిలి||

6 పాట రచన : ఆరుద్ర పాడినది : ఘంటసాల. సుశీల.

రంగ : ఏలాయె చెక్కిలి గాయం

రాధ , ఇది మగ చిలుక చేసిన మాయ

రంగ : నీబుగ్గల ఏలనె ఎరుపు

రాధ : మగరాయణ్ణి పిలిచే పిలుపు ||ఏ||

రంగ : కోరిన గోరవంక కొసరుచు ప్రేమించి
గోళ్ళతో సరసమాడిందో లేక – పళ్ళతో ముద్రి వేసిందో.

రాధ : అవికులుకుచు సరసాల – గీతాలు గుండెల్లో
కొత్తవి పాడుకున్నాయో లేక – సరాగాలనే ఆడాయో

రంగ : మందార లత పక్క అందాలవేదిక
వేసింది ఏరాజు కోసం ఏల
ఆడాలి యీ చెలగాటం

రాధ : స్నేహాన బంధించి వలచి వేధించే
చిన్నవాణ్ణి పోయి అడుగు
ఎన్నెన్ని మురిపాలు పెరుగు

తారాగణం :

జయలలిత, ఎం.జి.ఆర్. నాగేష్, ఆనందన్, నంబియార్,
రేవతి, మనోరమ, పి.కె.సరస్వతి, వి.కె.రామస్వామి.

సాంకేతిక నిపుణులు

కథ	మారన్
మాటలు	అనిశెట్టి
పాటలు	ఆరుద్ర
సంగీతం	కె. వి. మహాదేవన్ & టి. వి. రాజు
ఫొటోగ్రఫీ	ఎన్. ఎస్. వర్మ
నృత్యం	పి. ఎస్. గోపాలకృష్ణ & తంగప్పన్
శబ్దగ్రహణం మాటలు	జగ్గు
పాటలు రికార్డింగు	ఆర్. కణ్ణన్
కళ	ఎ. కె. పొన్నుస్వామి
ప్రాసెసింగ్	విజయా లేబరేటరి
ఎడిటింగ్	ఎమ్. జి. బాలురావు & పి. బాబు
మేకప్	పీతాంబరం, గోపాల్, రామన్, రామచంద్రన్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	ఎమ్. అర్జునరావు
స్టూడియో	వాహిని, రేవతి
నేపద్య గాయకులు	ఘంటసాల, పి. సుశీల
ప్రెస్ పబ్లిసిటి	నవరంగ్

దర్శకత్వం :

ఎం. ఎ. తిరుముగం

నిర్మాత :

సి. హెచ్. రామలింగరాజు